జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 2-1-2025 | ఎడిటర్: చౌదరి ప్రమోద్ కుమార్ | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 207 పేజీలు: 4 వెల: రూ.7

# మందేసి.. చిందేశారు!










* కొత్త సంవత్సరం వేళ రూ.10కోట్లు తాగేశారు * జిల్లాలో జోరుగా మద్యం విక్రయాలు * ఖజానాకు కాసుల పంట * ఆంక్షల కారణంగా ముందే మందు కొనుగోలు * బెల్టు షాపుల్లోనూ జోరుగా మద్యం విక్రయాలు

**శ్రీకాకుళం క్రైం, జనవరి1 (వార్త):** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లాలో మందుబాబులు పండగ చేసుకున్నారు. రికార్డు స్థాయిలో జిల్లాలో మద్యం అమ్మకాలు జరిగాయి. మద్యం దుకాణాల నుంచి వారం రోజుల ముందునుంచే మద్యం బెల్టు షాపులకు చేరింది. జిల్లాలో సాధారణ రోజులకంటే రెట్టింపు సరుకు విక్రయించారు. డిసెంబరు 30, 31 తేదీల్లో జిల్లాలో పది కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. 30న రూ 5.90 కోట్ల రూపాయలు మద్యం అమ్మకాలు సాగగా 31న రూ 4.28 కోట్ల రూపాయలు సరుకు విక్రయించారు. ఒకటవ తేదీన కూడ దగ్గరదగ్గర మూడు కోట్ల రూపాయలు విలువైన మందు అమ్మకాలు చేపట్టినట్టు సమాచారం. డిసెంబరు 31న ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు 6984 మద్యం బాటిళ్ల కేసులు, 2621 బీరు కేసులు అమ్ముడయ్యాయి. ఎక్సైజ్ అధికారులే ఈ అమ్మకాలను చూసి ఆశ్చర్యపోయారు. 31వతేదీన నూతన సంవత్సర వేడుకలు నేపథ్యంలో పోలీసులు ఆంక్షలు విధించడం, దీనికి తోడు 31న మందు దొరుకుతుందో లేదో అని కొందరు ముందు రోజే మందును కొనేశారు. నూతన సంవత్సరంలోనే పదికోట్లకు పైగా మద్యం విక్రయాలు జరిగాయంటే సంక్రాంతికి అమ్మకాలు ఏ రీతిన ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఏదేమైనా మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు కాసుల పంట పండనుంది.

## మందుబాబు వీరంగం

పాలకొండ: పాలకొండ మండలం ఎం.సింగుపురంలో యజ్జల వెంకన్న మద్యం మత్తులో విద్యుత్ స్తంభంపైకి ఎక్కాడు. దీన్ని చూసిన గ్రామస్థులు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి సరఫరా నిలుపుదల చేశారు. వెంకన్నను స్తంభంపై నుంచి కిందకు దిగాలని వారించినా ఫలితం లేకపోయింది. కొద్ది సేపు మందుబాబు స్తంభంపై పడుకున్నాడు. మత్తు దిగిన తర్వాత నెమ్మదిగా దిగి ఇంటికి వెళ్లిపోయాడు.

## ఉద్యోగాలిప్పిస్తామని మాయమాటలు చెబితే..

# 6309990800 6309990911 ఫోన్ చేయండి

* అభ్యర్థులు దళారులను నమ్మి మోసపోవద్దు * పారదర్శకంగానే పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ * జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి * ఎచ్చెర్లలో కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు

**శ్రీకాకుళం క్రైం, జనవరి 1(వార్త):** పోలీసు ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వ్యక్తులు తారసపడితే.. సంబంధిత పోలీసు అధికారులకు గాని, 6309990800, 6309990911 నెంబర్లకు నేరుగా సంప్రదించాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి అభ్యర్థులకు సూచించారు. దళారుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డుచే నిర్వహించబడుతున్న పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నిబంధనలు అనుసరించి రిక్రూట్మెంట్ జరుగుతుందని తెలిపారు. ప్రతిభ సామర్థ్యాన్ని బట్టి ఎంపికలు జరుగుతాయన్నారు. అభ్యర్థులు కాల్ లెటర్‌లో తెలిపిన నిర్దేశించిన తేదీ సమయానికి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రలతో పాటు ఒక సెట్టు జిరాక్స్ కాపీతో హాజరుకావాలని తెలిపారు. ఎచ్చెర్ల ఆర్మ్ రిజర్వ్ పోలీస్ మైదానంలో సివిల్ , ఎపిఎస్పీ పోలీసు కానిస్టేబుల్ ఎంపికలో భాగంగా అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షలు గత రెండు రోజులు సోమవారం,మంగళవారాలకు గాను 1199 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు గాను 731 మంది అభ్యర్థులు పాల్గొన్నారన్నారు. ఈ నెల 18వ తేదీ వరకు సెలవు దినల్లో మినహా దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామని ఎస్పీ వివరించారు.



## నూతనోత్సాహం

* జిల్లాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
* కిటకిటలాడిన అధికార, ప్రతిపక్ష నేతల ఇళ్లు, క్యాంపు కార్యాలయాలు
* ఉన్నతాధికారుల ఇళ్ల వద్ద సందడి
* జనసంద్రంగా మారిన నిమ్మాడ

5లో..



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# రథసప్తమి వేడుకల నిర్వహణపై నేడు భక్తుల అభిప్రాయ సేకరణ

**శ్రీకాకుళం, జనవరి 1(వార్త) :** అరసవల్లి రథసప్తమి మహోత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు భక్తులు సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ కోరారు. ఇందుకు గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే గొండు శంకర్ అధ్యక్షత వహించనున్నారు. అరసవల్లి రథసప్తమి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో రథసప్తమి జరగనున్న నేపథ్యంలో వేడుకలను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఇందులో భాగంగా భక్తుల నుంచి విలువైన సూచనలు, సలహాలను స్వీకరించి, అమలు చేయాలని కలెక్టర్ నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కూడా హాజరు కానున్నారు.

# ఎమ్మెల్యే శిరీషకు శుభాకాంక్షల వెల్లువ





**పలాస, జనవరి 1(వార్త) :** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ, మండలంలోని గ్రామాల్లో సందడిగా మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండుగ జరిగాయి. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నూతన సంవత్సర వేడుకల శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రముఖులు పోటీ పడ్డారు. . గౌతు శిరీష, మాజీ మంత్రి గౌతు శివాజీ, పలాస నియోజకవర్గం సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరికు ప్రముఖులు ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, సతీమణి వజ్జ గంగా భవాని, సూర్యతేజ కళాశాల నిర్వాహకులు దానేటి కామేశ్వరరావు, దానేటి పద్మజీ, సాయిశిరిషా పాఠశాల నిర్వాహకులు కవిటి రేణుకేశ్వరరావు, భారతి, ప్రముఖ వైద్యులు ఎం మల్లేశ్వరరావు, పొందల జగదీష్ బెందాళం కాళింది, తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఓ వసంత కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠ రావుతో పాటు పోలీసు అధికారులు, మండల స్థాయి అధికారులు, పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న టిడిపి జనసేన బిజేపి నాయకులు నాయకులు పాల్గొన్నారు. పేద మహిళలకు చీరలు పంపిణీ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 8వ వార్డ్ నర్సిపురం లో నూతన సంవత్సర సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పలాస ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష మునిసిపాలిటీ ముఖ్య నాయకులు. కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**పలాస, జనవరి 1(వార్త) :** కాశీబుగ్గ (రమేష్‌నాయుడు స్ట్రీట్)లో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో ఎన్.రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అక్కడి అన్ని కుటుంబాలు కలసి, ఆట పాటలతో, డ్యాన్సులతో ఉత్సాహంగా గడిపారు. వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు రమేష్ నాయుడు, వీధి పెద్దలు బహుమతులు అందజేశారు. చిన్నారులు వేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి, ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరికీ శుభప్రదం కావాలని ఆకాంక్షించారు.

# ఏపీ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**పలాస, జనవరి 1(వార్త) :** ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య శాఖలో ఫార్మసి స్టుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. రోగులకు మందులు ఇచ్చేటప్పుడు కౌన్సెలింగ్, మందుల మోతాదు, వాటి సైడ్ ఎఫెక్ట్స్ తెలియజేస్తూ, వాటి లాభాలు గురించి కూడా తెలియజేస్తారన్నారు. కొవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీలోనూ, సరఫరా విషయంలో ప్రధాన భూమిక పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనెల గోపాల్, రెంటికోట వైద్యాధికారి డాక్టర్ టి.సునీల్‌కుమార్, డాక్టర్ మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్ రిషికేశ్వరరావు, కామే శ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, నాయ కులు సప్ప నవీన్‌కుమార్, కుత్తుము లక్ష్మణ్, గురుటి సూర్య నారాయణ, అనిల్‌శర్మ, ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా సంతోషాన్ని నింపుతాం : శంకర్



**శ్రీకాకుళం,జనవరి 1(వార్త) :** ప్రతి ఇంటా సంతోష సంబరాలు నింపుతామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్‌లో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అందగా నిలిచిన కార్యకర్తలు, నాయకులు అందించిన సహకారం మరువలేనిది అన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమించారని గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజల్లో గందరగోళ వాతావరణం నెలకొని ఉండేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారని పేర్కొన్నారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. సూపర్ సిక్స్‌లో పొందుపరిచిన ప్రతి పథకాన్ని ప్రాధాన్యత క్రమంలో అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు తోడుగా నిలుస్తున్నారని అన్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెనాయుడు సహకారంతో శ్రీకాకుళం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్‌వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. రథసప్తమిని రాష్ట్ర పండగ గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, అరసవిల్లి పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగిందని గుర్తు చేశారు. సిక్కోలు ప్రగతిని పరుగులు పెట్టిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే శంకర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీదిరి ఇంట నూతన సంవత్సర సంబరం



**పలాస, జనవరి 1(వార్త) :** నూతన సంవత్సర వేడుకలు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గ జీఎంఈ కాలనీలో సీదిరి అప్పలరాజు, భార్య శ్రీదేవి, వైసీపీ నాయకులు కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలాస నియోజకవర్గం పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, అనధికారులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి అప్పలరాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు ఉప్పపల్లి ఉదయ్‌కుమార్, మచ్చ ధనరాజ్, ఉంగ సాయికృష్ణ, లండ దానయ్య, వైసీపీ మండల అధ్యక్షులు పైల వెంకటరమణ(చిట్టి), వైసీపీ కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు ఉన్నారు.

## ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**వంగర, జనవరి 1(వార్త) :** వంగర ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీకి వైసీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు, మండలానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వంగర మండల జనసేన నాయకుడు అల్లిన శ్రావణ్‌కుమార్, రాజాం నియోజకవర్గ హెడ్ హెక్ కమిటీ సభ్యులు గొర్లె గోవింద్‌తో కలిసి ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు, తూర్పు కాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల విద్యా శాఖా కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు పి.ప్రవీణ్‌కుమార్, వై.దుర్గారావును మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**పలాస, జనవరి 1(వార్త) :** రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు పలాస క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన వారు పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా ఈనెల 11, 12 తేదీల్లో జరగనున్న రాష్ట్ర పోటీలలో పాల్గొంటారని రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ కోశాధికారి పి.తవిటయ్య చెప్పారు.

**ఎంపికైన వారు వీరే..**

బాలుర విభాగంలో పి.జగదీష్ బెహరా, బి.ఉదయ్, బి.సిద్ధార్థ, కె.ప్రవీణ్ కుమార్, స్టాండ్ బైగా... కె.జయంత్, టి.వెంకటేష్

బాలికల విభాగంలో పి.శ్రావణిపాత్రో, వై.వరలక్ష్మి, కె.వసుంధర, ఎన్.దివ్య, స్టాండ్ బైగా పి.కావ్యశ్రీ, డి.రమ్య ఎంపికయ్యారు.

న్యాయ నిర్ణేతలుగా బి.తిరుమల, ఎం.దామోదర్, సీహెచ్. తారకేశ్వరరావు, ఎం.మణికంఠ, ఎమ్.దిలీప్ వ్యవహరించారు.

ఈ సందర్భంగా తవిటయ్య మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఉన్నతస్థానాలకు చేరుకోగలరన్నారు. జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపజేయాలని కోరారు. పతకాలతో తిరిగి రావాలని సూచించారు. క్రీడాకారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘ సాంకేతిక కమిటీ ఛైర్మన్ కె.హరిబాబు, జిల్లా టెన్నికాయిట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లా సంతోష్ కుమార్, ఎస్.వి.జోగారావు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం టి.చిట్టిబాబు, క్రీడా ప్రోత్సాహకుడు మల్లా భద్రయ్య పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**పలాస, జనవరి 1(వార్త) :** రామకృష్ణాపురంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్ స్కూల్ నందు బుధవారం ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ వారు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువు వక్తలు మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం అన్నారు. ఈ శిబిరంలో పాఠశాల కరెస్పాండంట్ మల్లా రామేశ్వరరావు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి 25 యూనిట్ల రక్తం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రాణదాత బ్యాంక్ మేనేజర్ సాయిమహంతి, ప్రిన్సిపాల్ ప్రీతిచౌదరి, వైస్ ప్రెసిడెంట్ తాళాసు శ్రీను, సురేష్ మాస్టర్, అనుదీప్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన విభూది

**శ్రీకాకుళం, జనవరి 1(వార్త) :** నూతన సంవత్సరం సందర్భంగా 31వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి విభూది సూరిబాబు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూనరవికుమార్‌కు పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తమ డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించాలని, మరింత అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఈ సంవత్సరం అన్ని వర్గాల వారికి వారి వారి రంగాల్లో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు పీఎంజే బాబు, సింతు సుధాకర్, ప్రధాన విజయరామ్ తదితరులు ఉన్నారు.





## ‘అభిమానులకు ధన్యవాదాలు’

**-పలాస టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి**

**పలాస, జనవరి 1(వార్త) :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని సహకరించిన అభిమానులందరికీ టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు వినూత్నంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకురావద్దని, ఆ పూల ఖర్చు ఓ విద్యార్థికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించినట్టు తెలిపారు. ఆమె ఆలోచనలకు అనుగుణంగా అభిమానులంతా నోటుపుస్తకాలు, పెన్నులు, పలకలు, తదితర విద్యా సామగ్రిని తీసుకువచ్చారని ఆనందం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల కోసం ఎమ్మెల్యే శిరీష తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించారని చెప్పారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించనున్నట్లు వెల్లడించారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో మామిడి శ్రీకాంత్

**ఎల్ఎన్ పేట, జనవరి 1(వార్త) :** రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాతపట్నం క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాంత్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ అభిమానులు, ప్రజలు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పోటెత్తారు. వేడుకల్లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అభిమానులకు, అధికారులకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం అందరికీ కలిసి రావాలని, సుఖసంతోషాలు వారి జీవితాల్లో నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి, కొత్తూరు, ఎల్ఎన్ పేట, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సమసమాజ నిర్మాణం అందరి లక్ష్యం కావాలి

- **జేసీఐ వ్యవస్థాపక అధ్యక్షులు జామి భీమశంకర్**
- **జేసీఐ మెయిన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకల నిర్వహణ**
- **పాల్గొన్న అధ్యక్షుడు కూన అనిల్, సెక్రటరీ తమ్మినేని ఉషారాణి**



**శ్రీకాకుళం, జనవరి 1(వార్త) :** జేసీఐ ప్రతినిధులంతా సమ సమాజ స్థాపన, నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జామి భీమశంకర్ పిలుపునిచ్చారు. నగరంలోని చైతన్య సహకార జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీఐ ఆశయాలకు అనుగుణంగా అసోసియేషన్‌లోని ప్రతి సభ్యులు చిత్తశుద్ధితో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జేసీఐ మెయిన్ అధ్యక్షుడు కూన అనిల్ మాట్లాడుతూ ఎప్పుడూ ముందుంటామన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జేసీఐ ప్రాధాన్యతిస్తుందన్నారు. ఈ ఏడాది సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రతినిధులకు సూచించారు. కార్యక్రమంలో రౌతు శ్రీనివాసరావు, వీటీ నాయుడు, పోషక్‌కుమార్, జగదీష్, సంపత్, కిరణ్, భాగ్యలక్ష్మి, జయంతి, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

**జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మజ్జి గణపతి**



**వంగర, జనవరి 1(వార్త) :** జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ మెంబర్‌గా తనను నియమించిన ఎమ్మె కోండ్రు మురళీమోహన్, జిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు దళిత నేత మజ్జి గణపతి ధన్యవాదాలు తెలిపారు. వంగరలో ఆయన బుధవారం విలేఖరులతో మాట్లాడారు. తన బాధ్యతను చక్కగా నిర్వర్తించనున్నట్లు తెలిపారు. న్యాయపరమైన సమస్యలను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, జిల్లా అధికారుల సహకారంతో పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. రెండు రోజుల క్రితం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వపించారన్నారు. ఈ సమావేశంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గణపతిరావు, జీకే నాయుడు తదితరులు అభినందనలు తెలిపారు. 20 ఏళ్ల నుంచి దళిత సమస్యల పరిష్కారం, హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న గణపతి ఎస్సీ ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎంపిక కావడం దళిత బహుజనులకు చాలా గర్వకారణమని కొనియాడారు.



## భీమా కోరేగావ్ స్ఫూర్తితో పోరాడుదాం

- **కుల వివక్ష విముక్తి లక్ష్యంగా పనిచేద్దాం**
- **భావితరాలకు భీమా కోరెగావ్ చరిత్ర తెలియాలన్నదే ఎయిమ్ లక్ష్యం**
- **అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను**
- **ఎయిమ్ ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ యుద్ధ విజయోత్సవ ర్యాలీ**
- **కోరేగావ్ యుద్ధంలో పోరాడి మృతి చెందిన యోధులకు నివాళులర్పించిన ఎయిమ్ సైనికులు**
- **అంబేద్కర్ సూచించిన మార్గంలో భావితరాలు నడవాలని ప్రతిజ్ఞ**

**శ్రీకాకుళం, జనవరి 1(వార్త) :** భీమా కోరేగావ్ యుద్ధం స్ఫూర్తితో కుల వివక్ష విముక్తి కోసం పోరాడదామని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను పిలుపునిచ్చారు. భీమా కోరేగావ్ యుద్ధ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దళితుల ఆశాజ్యోతి పి.వి.సునీల్‌కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో బుదవారం విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఏఐమ్ సైనికులు, దళిత సంఘాల జేఏసీ నేతలు పూలమాలలు వేశారు. భీమా కోరెగావ్ యుద్ధంలో మృతి చెందిన యోధులకి నివాళులర్పించారు. వీరులకి జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ కుల వ్యవస్థ, అణిచివేత, వివక్ష, అంటరానితనం నుంచి విముక్తి పొందడానికి మహార్ పీడితులు బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన రెండవ బాజీరావు పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారన్నారు. ఈ విజయానికి గుర్తుగా బ్రిటీష్ ప్రభుత్వం కోరేగావ్ వద్ద మహార్ అమరవీరుల స్తూపాన్ని నిర్మించిందన్నారు. భీమా నది ఒడ్డున నిర్మించిన మహార్ వీరుల స్మారక విజయ స్తంభాన్ని 1927లో బాబా సాహెబ్ అంబేద్కర్ సందర్శించే వరకూ భీమా కోరెగావ్ చరిత్ర స్వతంత్ర పోరాటం పేరుతో వక్రీకరణకి గురైందన్నారు. ప్రతి ఏడాది విజయ స్తూపం వద్ద జనవరి 1న యుద్ధ విజయోత్సవ సంబరాలు జరుగుతాయన్నారు. భీమా కోరేగావ్ స్ఫూర్తితో రాష్ట్రంలో దళితులకి జరుగుతున్న అన్యాయంపైనా, అణిచివేతలపై అంతా ఐక్యంగా పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దళిత సంఘాల జేఏసీ నేత డా.కంతా వేణు మాట్లాడుతూ భీమా కోరెగావ్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని అణగారిన వర్గాలకి పూర్తి న్యాయం జరిగే వరకూ పోరాటం సాగించేందుకు అందరూ కలసిరావాలన్నారు. కార్యక్రమంలో యజ్జల గురుమూర్తి, పురుషోత్తం రాంబాబు, సుంకు రమణ, పెయ్యాల చంటి, కొత్తూరు సత్యనారాయణ, అబ్బాస్, అఖిల్, ఏయిమ్ నాయకులు, సైనికులు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## చిన్నారుల సమాజ సేవ అభినందనీయం

**పలాస, జనవరి 1(వార్త) :** రామకృష్ణాపురంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థినీ, విద్యార్థులు తమ సేవాభావం చాటుకున్నారు. వారు తొమ్మిదేళ్ల నుంచి దాచుకున్న పాకెట్‌మనీలో కొంతమొత్తం నారాయణ సేవకు కేటాయించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని బుధవారం పలాస రైల్వేస్టేషన్ వద్ద ఉన్న సాధువులకు ఆహార ప్రసాదం, సత్యసాయిబాబా విభూతి స్వామివారి చిత్రపటాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు నారాయణ సేవా ఇన్‌చార్జి దాలేటి అందజేశారు.










# జన సమ్మోహనం

-పోటెత్తిన అభిమాన సంద్రం
- కదలి వచ్చిన పసుపు దండు
- నూతన సంవత్సర ఆరంభ వేళ..
కోంద్రు ఇంట అభిమానుల హేల

- కూటమి నాయకుల అభినందనలు
-శుభాకాంక్షలు అందుకున్న ఎమ్మెల్యే మురళి











నూతన ఆంగ్ల సంవత్సర ఆరంభ వేళ శ్యాంపురం దారులన్నీ అభిమాన సంద్రంతో నిండిపోయాయి. విశేష రీతిలో అశేష జనవాహిని తరలివచ్చింది. నేతలు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు ..ఇలా తండోపతండాలుగా సుమారు 15 వేల మంది వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బుధవారం క్యూ కట్టారు. ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, ఆయన సోదరుడు కోండ్రు జగదీష్‌కు వేలాది మంది తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపి, వారితో తమ ఆనందాన్ని పంచుకు న్నారు. ఈ సందర్భంగా 56 కేజీల భారీ కేక్‌ను ఎమ్మెల్యే మురళీ మోహన్ కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజాం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా నని తెలిపారు. ఈ నెలలోనే రాజాం-పాలకొండ రహదారి విస్తరణ పనులు పూర్తి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం, నాయకులు ప్రజా భీష్టానికి అనుగుణంగానే పనిచేస్తామన్నారు.

-రాజాం

















జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎస్సీ కులగణనపై 7 వరకూ అభ్యంతరాలు స్వీకరణ

**శ్రీకాకుళం టౌన్, జనవరి 1 (వార్త):** ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును ఈనెల 7 వరకూ పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియడంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎసీపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణన పై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు.

# నూతనోత్సాహం

**శ్రీకాకుళం, జనవరి 1(వార్త):** జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అధికార, ప్రతిపక్ష నేతల ఇళ్లకు భారీగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో వారి క్యాంపు కార్యాలయాలు, ఇళ్లు కిటకిటలాడింది. తమ అభిమాన నేతలకు పుష్పగుచ్చాలు ఇచ్చేందుకు పార్టీ శ్రేణులు పోటీ పడ్డారు. అధికారుల ఇళ్ల వద్ద కూడా సిబ్బంది బారులు దీరారు. నూతన సంవత్సర వేడుకలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు వినూత్నంగా, సందేశాన్ని ఇచ్చేలా నిర్వహించారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి నాయకులు, అధికారులు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారి నుంచి పూలబొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలు, పెన్నులు, మొక్కలు, కూరగాయలు స్వీకరించారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, గౌతు శిరీష , మామిడి గోవిందరావు, ఎన్.ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తదితరులు హాజరై, ఇరువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేలాదిగా తరలి వచ్చిన అభిమానులతో నిమ్మాడలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది.



## నారాయణలో నూతన వేడుకలు

**శ్రీకాకుళం టౌన్, జనవరి 1 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాళ్లు భాస్కర్, సుబ్బారావు, హైస్కూల్ కోఆర్డినేటర్ శ్రీధర్ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.





## సింహం విగ్రహం ధ్వంసం

**పొందూరు, జనవరి1 (వార్త):** పొందూరు మండలం కనిమెట్ట శివాలయం ముందున్న సింహం విగ్రహాల్లో ఒక దాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటనపై గ్రామస్థులు, అర్చకుడు తెలిపిన వివరాలి లా ఉన్నాయి.. బుధవారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి ఆలయం ముందు ఉన్న సింహాల విగ్రహాల్లో ఒకటి ధ్వంసమవ్వడాన్ని గుర్తించారు. ఈవిషయాన్ని గ్రామ పెద్దలకు చెప్పారు. దీంతో అక్కడికి చేరుకున్న గ్రామ పెద్దలు ధ్వంసమైన విగ్రహాన్ని పరిశీలించారు. కాగా అత్యంత పురాతన ఆల యాల్లో కనిమెట్ట శివాలయం ఒకటి. ఈ గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చి దర్శించు కుంటారు. పురాతన ఆలయంలో విగ్రహాల ధ్వంసంతో భక్తుల మనోభావాలు దెబ్బ తిన్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కోడళ్లపై దాడి

**జి.సిగడాం, జనవరి 1 (వార్త):** కోడళ్లపై మామ కత్తితో దాడి చేసి గాయపరిచిన ఘటన జి.సిగడాం మండలం నడిమివలస గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆస్తి తగదా కారణంగా మామ, కోడళ్ల మధ్య వివాదం తలెత్తింది. నడిమివలస గ్రామానికి చెందిన పిన్నింటి సత్యనారాయణకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ముగ్గురికీ ఆస్తి పంపకాలు చేశారు. కుమార్తె తండ్రి వద్దే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అతని పొలాన్ని ఆమెకు రాసిచ్చారు. దీనిపై కొడుకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తరచూ తగాదాలు జరుగుతున్నాయి. పొలంలో పెసర పంటను తీసేందుకు బుధవారం కోడళ్లు వసంత, లక్ష్మి వెళ్లారు. ఈలోగా సత్యనారాయణ, అతని కుమార్తెతో అక్కడికి చేరుకొని పంట తీసేందుకు అడ్డుకున్నారు. ఇద్దరూ కలిసి వారి కంట్లో కారం చల్లారు. అతను కత్తితో దాడి చేశారు. ఈ వసంత తలకు తీవ్రంగా గాయమైంది. మరో కోడలు లక్ష్మి, వారిని అడ్డుకునేందుకు వచ్చిన పక్క పొలం యజమాని, బంధువు బాలి సావిత్రమ్మ గాయపడ్డారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే కుటుంబీకులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ. మధుసూదనరావు తెలిపారు.

## బాణసంచా పేలి వ్యక్తికి గాయాలు

**సోంపేట, జనవరి 1(వార్త):** బాణసంచా పేలి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం పట్టణంలోని కొత్తకోటకు చెందిన ఉమా బెహరా బాణసంచా కాల్చారు. ఈ క్రమంలో తన ఎడమ చేతిలోనే ఓ టపాసు పేలిపోయింది. దీంతో చేతికి తీవ్రంగా గాయాలయ్యాయి. విపరీతంగా రక్తస్రావం కావడంతో స్థానికంగా ప్రథమ చికిత్స తీసుకుని, మెరుగైన వైద్యం కోసం విశాఖలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు.

# రథసప్తమి ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- ఎస్పీ, ఎమ్మెల్యే, జేసీతో కలిసి పరిశీలన

**శ్రీకాకుళం టౌన్, జనవరి1 (వార్త):** రథ సప్తమి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రథ సప్తమి ని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటిండంతో ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్న అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం రథసప్తమి వేడుకల ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్, ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి, శాసనసభ్యుడు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి పరిశీలించి చర్చించారు. వేడుకలకు వచ్చే భక్తులకు తాగునీరు, శానిటేషన్, క్యూలైన్లు, ప్రసాదా ల పంపిణీ, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల తది తర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారు. అత్యవసర సమయంలో భక్తులు వచ్చేందుకు అసౌకర్యం కలగకుండా డమ్మీ లైను ఏర్పాటు చేయాలని చెప్పారు. మెడికల్ ఏర్పాట్లు ఉండాలన్నారు. భద్రతా ఏర్పాట్లపై సంబంధితాధికారులతో చర్చించారు. దేవాలయంలో భక్తులు వచ్చీ పోయే మార్గాన్ని పరిశీలించారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల కేశ ఖండన



శాలను తాత్కాలికంగా మున్సిపల్ హైస్కూల్ వద్దకు తరలించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. దేవస్థానం పరిసరాలను పరిశీలించి చర్చించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవోలు సాయి ప్రత్యూష, రమణమూర్తి, జి.వెంకటేష్, ఉప కలెక్టర్ పద్మావతి, డీఎస్పీ వివేకానంద, ఆలయ ఈవో వై.భద్రాజి, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డీవీవీ.ప్రసాద్, డీఆర్డీయే పీడీ కిరణ్ కుమార్, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ బి.శాంతిశ్రీ, కలెక్టరేట్ ఏవో సూర్యనారాయణ, దేవాదాయ శాఖాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546